**శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం**

**అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ**

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**25-06-2026 నుండి 01-07-2026**

**గత మూడు రోజుల వాతావరణం**

గత మూడు రోజులుగా వాతావరణం ప్రధానంగా పొడిగా, తీవ్రమైన ఎండలు మరియు వేడి గాలులతో కొనసాగింది. అయితే మధ్య మధ్యలో కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం కూడా నమోదైంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 31°C నుండి 34°C మధ్య, కనిష్ట ఉష్ణోగ్రతలు 23°C నుండి 26°C మధ్య నమోదయ్యాయి.

**వచ్చే నాలుగు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 31 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 23 నుండి 26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

హెచ్చరిక

**మొదటి రోజు** (**24/06/2026 08:30** గంటల నుండి **25/06/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది." భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. అలాగే, ఉరుములు, మెరుపులు మరియు గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**రెండవ రోజు** (**25/06/2026 08:30** గంటల నుండి **26/06/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది." భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 40–50 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**మూడవ రోజు** (**26/06/2026 08:30** గంటల నుండి **27/06/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది." భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 40–50 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**నాలుగవ రోజు** (**27/06/2026 08:30** గంటల నుండి **28/06/2026 08:30** గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది." భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 40–50 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**కూరగాయలు**

**నర్సరీ నిర్వహణ**

- నేల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు *ట్రైకోడెర్మా ఆస్పెరెల్లం* (Trichoderma asperellum) @ 2–3 కిలోలు/ఎకరానికి వేపపిండి మరియు పశువుల ఎరువుతో (FYM) కలిపి వేయాలి.
- మంచి నీటి పారుదల సౌకర్యం కలిగిన ఎత్తైన నర్సరీ మడులను తయారు చేసి, 90 కిలోల పశువుల ఎరువు (FYM) మరియు తగిన మోతాదులో సూపర్ ఫాస్ఫేట్ వేయాలి.
- నర్సరీ మడులను 1% బోర్డో మిశ్రమం లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రాములు/లీటరు నీటికి కలిపి ద్రావణంతో తడిపి శుద్ధి చేయాలి.
- సూక్ష్మపోషక లోప లక్షణాలు కనిపించినప్పుడు మైక్రోన్యూట్రియెంట్ మిశ్రమం @ 3 గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- వర్షం లేని సమయంలో మొక్కల పెరుగుదల మరియు సత్తువ పెంచడానికి 19:19:19 ఎన్‌పీకే @ 5 గ్రాములు/లీటరు లేదా 13:0:45 @ 5 గ్రాములు/లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారీ చేయాలి.
- రసం పీల్చే పురుగుల నివారణకు కార్బోఫ్యూరాన్ 3G @ 100 గ్రాములు/40 చదరపు మీటర్ల నర్సరీ ప్రాంతానికి వేయాలి. అదనంగా పసుపు మరియు నీలి రంగు జిగురు అట్టలను 5–10/ఎకరానికి ఏర్పాటు చేయాలి.
- నర్సరీలో నారు కుళ్ళు తెగులు నివారణకు మాంకోజెబ్ @ 2.5 గ్రాములు/లీటరు లేదా మెటాలాక్సిల్ + మాంకోజెబ్ @ 2 గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**ప్రధాన పొలం**

- వర్షపాతం మరియు అధిక తేమ కారణంగా ఆకు మచ్చ వ్యా  , ఎర్లీ బ్లైట్, బ్యాక్టీరియల్ లీఫ్ స్పాట్ మరియు కాయ కుళ్ళు వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వీటి నివారణకు మాంకోజెబ్ @ 2.5 గ్రాములు/లీటరు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రాములు/లీటరు నీటికి కలిపి 7–10 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.
- వర్షం వచ్చే అవకాశం ఉన్నప్పుడు పురుగుమందులు లేదా శిలీంధ్రనాశక మందులు పిచికారీ చేయకూడదు. పిచికారీని ఉదయం లేదా సాయంత్రం వేళల్లో చేయడం మంచిది
- రసం పీల్చే పురుగుల నివారణ కోసం 10-12 పసుపు మరియు నీలం జిగురు అట్టలు మరియు లింగాకర్షక బుట్టలు 5–8/ఎకరానికి ఏర్పాటు చేసి పేనుబంక, తామర పురుగులు , తెల్లదోమల ఉధృతిని పర్యవేక్షించి నియంత్రించాలి.
- ప్రారంభ దశలో పురుగు ఉధృతి కనిపించినప్పుడు వేప నూనె 5 మి.లీ./లీటరు నీటికి లేదా అజాడిరాక్టిన్ 1 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL @ 0.3 మి.లీ./లీటరు నీటికి **లేదా** థియామెథాక్సామ్ 25 WG @ 0.25 గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- **మిరప**
    - ➢ లోతైన దుక్కి చేసి, బాగా కుళ్లిన పశువుల ఎరువు, వేపపిండి మరియు ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటి జీవ నియంత్రణ కారకాలను నేలలో కలపడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి నేల ద్వారా వ్యాపించే వ్యాధులు తగ్గుతాయి.
    - ➢ ఎత్తైన, నీరు నిల్వ కాకుండా ఉండే నర్సరీ మడులను ఏర్పాటు చేసి, విత్తన శుద్ధి చేపట్టి, సరైన నీటి పారుదల కల్పించడం ద్వారా డ్యాంపింగ్.ఆఫ్ మరియు అధిక వర్షాల వల్ల కలిగే నష్టాన్ని నివారించవచ్చు-

**పండ్లు**

- **మామిడి**
    - ➢ కత్తిరింపు మరియు అంతరకృషి పనులను చేపట్టడానికి ముందు,  చెట్లకు 15 రోజుల విశ్రాంతి సమయాన్ని కల్పించాలి. వర్షాలు ప్రారంభమైన తర్వాతే ఎరువుల వాడకం చేపట్టాలి. చెట్ల మధ్యలో అంతర పంటగా జనుము లేదా జీలుగ 10 కిలోలు ఎకరానికి చొప్పున వేసి పూత దశ కన్నా ముందే భూమిలో కలియ దున్నాలి.
    - ➢ 10 సంవత్సరాల వయసు గల ప్రతి చెట్టుకు బాగా చివికిన పశువుల ఎరువు (సుమారు50 కిలోలు) ప్రతి చెట్టుపాదులో వేయాలి మరియు సిఫారసు చేసిన మోతాదులో 1500 గ్రా యూరియా + 4000 గ్రా SSP + 1000 గ్రా పొటాషియం వేసుకోవాలి (MOP). కత్తిరింపులు చేసిన 15 రోజుల వరకు నత్రజని ఎరువులు వేయకూడదు.
- **జామ** - టీ దోమ మరియు కాంకర సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి. మరియు తరువాత ల్యామ్డాసైహలోథ్రిన్@ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
- **నిమ్మ మరియు బత్తాయి**
    - ➢ తగినంత వర్షం పడక పోతే, నిమ్మ మరియు బత్తాయి తోటలలో కాయ బాగాపెరగడానికి నీటిపారుదల ద్వారా నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి.
    - ➢ అంబేబహార్ (జూలై-ఆగస్టు) పంటకోసం నిమ్మ మరియు బత్తాయిలో కాయపెరుగుదలను మెరుగుపరచడానికి పొటాషియం నైట్రేట్ @ 10 g/l మరియు సిట్రస్స్పెషల్ @ 5 g/l నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- బత్తాయిలో మంగు నివారణకు, ఓమైట్ (2 ml/l) లేదా డైకోఫాల్ (5 ml/l) లేదాఫాసలోన్ (3 ml/l) పిచికారీ చేయాలి.

- నేరేడు - జూన్ నెలలో పండ్లు ఊరే దశలో లీటరు నీటికి 10 గ్రాముల యూరియా మరియు 5 గ్రాముల సూక్ష్మపోషకాల మిశ్రమం (ఫార్ములా-4) కలిపి పిచికారీ చేయాలి. ఈ మిశ్రమం వాడటం వల్ల పండ్ల నాణ్యత మరియు పరిమాణం గణనీయంగా మెరుగుపడుతుంది.

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

- బలమైన గాలులు, పిడుగులు, తుఫానులు మరియు అప్పుడప్పుడు నీటికొరత ఏర్పడే అవకాశాల దృష్ట్యా, పసుపు మరియు అల్లం పంటల సాగు మరియు విత్తే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఇంకా పంటను నాటని రైతులు పసుపు సాగుకు ఎత్తైన మడులు (Raised Bed System) పద్ధతిని అనుసరించడం మంచిది. ఈపద్ధతిలో నీరునిల్వ కాకుండా సులభంగా బయటకు వెళ్లిపోవడంతో పాటు, డ్రిప్లైన్లను సమానంగా ఏర్పాటు చేయడం సులభమవుతుంది.
- వర్షాధారంగా మాత్రమే విత్తనాలు వేసే రైతులు, రెండు లేదా మూడు మంచివర్షాలు కురిసిన తర్వాత విత్తడం మంచిది. దీని వల్ల నేలలో తగినంత తేమ ఉండి, పంట ప్రారంభ దశలో బాగా స్థిరపడుతుంది.

- పసుపు
  - అట్రాజిన్ అనే కలుపు మందును 500 గ్రాములు ఒక ఎకరాకు ఉండే విదంగా పసుపు విత్తక ముందు గాని లేదా విత్తిన వెంటనే భూమిపై పిచికారీ చేసుకున్నట్లైతే కలుపు నుండి నివారణ లభిస్తుంది.
  - బెడ్ పద్ధతిలో పసుపు సాగు చేసుకున్నట్లైతే దుంప కుళ్ళు నుండి నివారణ లభిస్తుంది.
  - పసుపులో ౩౦ మిక్రోన్స్ ఉండే నల్ల రంగు ప్లాస్టిక్ ముల్చింగ్ వాడడం ద్వారా కలుపుని నివారించడమే కాకుండా నీటి వినియోగ సామర్థ్యం కూడా పెరుగుతుంది
- అల్లం
  - అట్రాజిన్ అనే కలుపు మందును 500 గ్రాములు ఒక ఎకరాకు ఉండే విదంగాఅల్లం విత్తక ముందు గాని లేదా విత్తిన వెంటనే భూమిపై పిచికారీ చేసుకున్నట్లైతే కలుపు నుండి నివారణ లభిస్తుంది.
  - బెడ్ పద్ధతిలో అల్లం సాగు చేసుకున్నట్లైతే దుంప కుళ్ళు నుండి నివారణ లభిస్తుంది.
  - నీడని ఇచ్చే షేడ్ నెట్స్ కింద గని లేదా పండ్ల తోటలలో అల్లం బాగా పెరగటమే కాకుండా అధిక దిగుబడినిస్తుంది.
- అలొవెరా - భూమిని సిద్ధం చేసి, హెక్టారుకు 10,000–12,000 పిలకలను చతురస్ర లేదా త్రిభుజ పద్ధతిలో నాటాలి. నాటిన అనంతరం తగిన తేమ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

- **అశ్వగంధ** - వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా కాలువలు ఏర్పాటు చేయాలి. ఆకు మచ్చ, డైబ్యాక్ నివారణకు డైథేన్ ఎం-45 (2—3 గ్రా./లీ.) పిచికారీ చేయాలి. వేరు/కాండం కుళ్లు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ (2.5—3 గ్రా./లీ.) డ్రెంచింగ్ చేయాలి.
- **లెమన్‌గ్రాస్** - కోత తర్వాత నేలపై 10—15 సెం.మీ. ఎత్తులో మిగిలిన మొక్క భాగాలను నాటే పదార్థంగా ఉపయోగించవచ్చు. కొత్తగా నాటాలనుకుంటే ఒక ఎకరానికి సుమారు 20,000—22,000 సక్కర్లు (స్లిప్స్) అవసరమవుతాయి
- **పుదీనా:** - కలుపు నివారణకు సింబార్ లేదా పెండిమెథలిన్ @ 1 కిలో/హెక్టారు పిచికారీ చేయాలి. అధిక ఉష్ణోగ్రతలు నెలకొనే సమయంలో పంటలో తేమను కాపాడేందుకు అవసరాన్ని బట్టి నీటిపారుదల చేపట్టాలి. వేరు/కాండం కుళ్లు లక్షణాలు కనిపిస్తే కాపర్ ఆక్సీక్లోరైడ్ (2.5—3 గ్రా./లీ.) లేదా సాఫ్ (2.5 గ్రా./లీ.) డ్రెంచింగ్ చేయాలి.
- ధనియాలు - విత్తిన ధనియాల పంటకు ఎండల తీవ్రత నుండి రక్షణ కోసం క్రమం తప్పకుండా తేలికపాటి నీటి తడులు ఇవ్వండి.

- **ఆయిల్ పామ్**

  - వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యగా ప్రొపికోనాజోల్ డైఫెనోకోనాజోల్ +@ 1 మిలీటర్ లేదా /.లీ. మాంకోజెబ్ + కార్బెండాజిమ్@ 3 గ్రా స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ + లీటర్/.@ 2 గ్రాలీటర్ మిశ్రమంతో ద్రావణాన్ని /. తయారు చేసి, మొక్క మొవ్వ భాగం గెలల మీద మరియు పాదుభాగంలో తడిచేలాగా పిచికారి చెయ్యాలి.
  - కొమ్ముపురుగు నివారణకు, 20 గ్రాముల నాఫ్తలీన్ గుళికలను రంధ్రాలు చేసిన కవర్లులేదా సీసాలలో ఉంచి మొవ్వు భాగంలో ఉంచాలి.

పూలు

- **చామంతి** - ముందస్తు రుతుపవనాలు లేదా తొలకరి జల్లుల వల్ల నీరు నిల్వ ఉండకుండా (నీటి ముంపును నివారించడానికి), ఏత్తు గల నారుమడిలో 5—7 సెం.మీ. ఎత్తు పెరిగిన కొమ్మ కత్తిరింపులను ఎత్తైన బెడ్లపై నాటాలి. వేరు కుళ్లు లేదా ఇతర నేల ద్వారా వ్యాపించే తెగుళ్లను అరికట్టడానికి, నాటడానికి ముందు మొక్కల వేర్లను ఒక లీటరు నీటికి కాపర్ ఆక్సిక్లోరైడ్ (2.5 గ్రాములు) లేదా కార్బెండజిమ్ (1 గ్రాము) కలిపిన ద్రావణంలో ముంచి (శుద్ధి చేసి) ఆపై ప్రధాన పొలంలో నాటాలి.
- **బంతి** - ఎకరాకు సరిపోయే 400 గ్రా విత్తనంతో నారు పోసుకోవాలి. ముందస్తు రుతుపవన వర్షాల వల్ల నారు కుళ్లకుండా (నీరు నిల్వ ఉండకుండా) ఉండటానికి, 15-20 సెం.మీ. ఎత్తు గల ఎత్తైన మడులపై నారు పెంచాలి. నారుకుళ్లు లేదా వేరుకుళ్లు తెగులు ఆశించకుండా ఉండటానికి, విత్తనాలకు కిలోకు 4 గ్రాముల ట్రైకోడెర్మా విరిడె లేదా 2 గ్రాముల కాప్టాన్ కలిపి విత్తన శుద్ధి చేయాలి.